వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వండి


ధర్మవరం పట్టణం 8వ వార్డులో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి


బత్తలపల్లి మండలం డి.చెర్లోపల్లి సచివాలయంలో పథకాల బ్రోచర్లు అందజేస్తున్న దృశ్యం


గాండ్లపెంట మండలం సామాలగొందిలో పథకాలను వివరిస్తున్న నాయకులు

- ఇంటింటికీ తిరుగుతూ పథకాలు వివరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు
- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

ధర్మవరం: ప్రతి ఇంటి ముంగిటకే ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించిందని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ చెర్మన్లు వేముల జయరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని 8వ వార్డులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం 8వ వార్డులో వెచ్చించిన నిధుల పట్టిక బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రజలకు జగన్ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నాయకులు చాంద్‌బాషా, పట్టణ సచివాలయాల కన్వీనర్ మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్ లోకేష్, వార్డు ఇన్‌చార్జ్ నీలూరి ప్రకాష్ పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామ సచివాలయంలో సర్పంచ్ గుజ్జల రమాదేవి అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ బగ్గిరి త్రివేణి, జెడ్పీటీసీ కోటి సుధ మాట్లాడుతూ.. డి.చెర్లోపల్లి, నల్లబోయనపల్లి పంచాయతీలకు డీబీటీ కింద రూ.27,62,78,885, నాన్ డీబీటీ కింద రూ.5,88,96,962 మొత్తం రూ.33,52,71,847 లబ్ధి చేకూరిందన్నారు.కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, కార్యదర్శి నారాయణస్వామి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ముసలయ్య, కృష్ణమనాయుడు, గుజ్జల నారాయణస్వామి, వీరనారప్ప, రమణనాయక్, వెంకటరెడ్డి, ఓంప్రసాద్‌రెడ్డి, కొండారెడ్డి, సూర్యనారాయణ, హరినాథరెడ్డి, నాగభూషణ పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్: వెనుకబడిన అటవీ గ్రామాల్లో సైతం నాలుగున్నర ఏళ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు చేపట్టినట్లు మండల కన్వీనర్ నరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మండలం అమగొండపాళ్యం సచివాలయం పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. అమగొండపాళ్యం, రాగప్పగారిపల్లిలో మొత్తం రూ.12,86,01,314 లబ్ధి చేకూర్చిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. సర్పంచ్ రామచంద్ర, సెక్రెటరీ జయపాల్‌రెడ్డి, వీహెచ్‌ఏ వేమారెడ్డి పాల్గొన్నారు.

గాండ్లపెంట: సామాలగొంది పంచాయతీ రెడ్డివారిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, గృహసారథులు శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసులు, సోమశేఖర్, డి.తిమ్మయ్య, రామాంజులు, శ్రీహరి, శంకర్ పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల కేంద్రంలోని 4వ వార్డు సచివాలయంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సాంబశివా రెడ్డి, నాలుగో సచివాలయం కన్వీనర్ బేల్దారి యల్లప్ప, డీలర్ శ్రీనివాసులు, ముష్కిన్, కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ కార్యవర్గ సభ్యుడు పాదయాత్ర వాల్మీకి శంకర్, ఆసుపత్రి కమిటీ సభ్యులు వెంకటరాముడు, సుబ్బారావు, ఎంపీటీసీలు రఫీ, లక్ష్మీదేవి, మండల బూత్ కన్వీనర్ పెయింటర్ కేశప్ప, డీలర్‌బాబు, మాజీ ఎంపీటీసీ మానేరు ప్రసాద్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ చంద్రాయుడు, పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని ఏలుకుంట్ల సచివాలయంలో బుధవారం కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు వై ఏపీ నీడ్స్ జగన్‌పై అవగాహన కల్పించారు. కిట్లు పంపిణీ చేసి, జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ధర్మవరం రూరల్ మండల సచివాలయాల కన్వీనర్ పోతుకుంట శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామయ్య, ఈఓఆర్డీ మమతాదేవి, సర్పంచ్ గంగమ్మ, ఎంపీటీసీ మాధవి పాల్గొన్నారు.

ఓడీచెరువు: మండల పరిధిలోని కొండకమర్ల సచివాలయం-2 వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సచివాలయ పరిధిలో 1,200 కుటుంబాలకు రూ.36.35 కోట్ల లబ్ధి చేకూరిందని ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, ఓడీచెరువు సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి తెలిపారు. రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షామీర్ బాషా, ఎంపీడీఓ వరలక్ష్మి, ఎంపీటీసీ గంగులమ్మ, సచివాలయ కన్వీనర్ మధుసూదన రెడ్డి, ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ డైరక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు మదన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, దుర్గప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

కనగానపల్లి: మండలంలోని కేఎన్ పాళ్యం గ్రామంలో బుధవారం సాయంత్రం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులంతా కలసి సచివాలయం వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం పథకాల లబ్ధిని వివరిస్తూ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మారుతిప్రసాద్, మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరక్టర్ ప్రభాకర్, సొసైటీ అధ్యక్షుడు భాస్కర్, నాయకులు నాగముని, రమణారెడ్డి పాల్గొన్నారు.


కొత్తచెరువులో..


కనగానపల్లిలో నినాదాలు చేస్తున్న నాయకులు


పుట్టపర్తి మండలం అమగొండపాళ్యం సచివాలయంలో పథకాల బోర్డు ఆవిష్కరణ


ధర్మవరం మండలం ఏలుకుంట్ల సచివాలయంలో కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం


ఓడీచెరువు మండలం కొండకమర్ల సచివాలయం-2లో పథకాలపై అవగాహన

మండల సచివాలయాల కన్వీనర్-2గా మాధవరెడ్డి



తాడిమర్రి: మండల సచివాలయాల కన్వీనర్-2గా తాడిమర్రికి చెందిన మల్లప్పగారి మాధవరెడ్డిని నియమించినట్లు డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 14 గ్రామ పంచాయతీలు ఉండగా 10 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. ఇప్పటికే శివంపల్లికి చెందిన అల్లే సాయినాథ్‌రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మండల సచివాలయాల కన్వీనర్-2గా మాధవరెడ్డిని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నియమించారన్నారు. కన్వీనర్లు సమన్వయంతో పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

తనకల్లు: మండల పరిధిలోని ఏనుగుగుండు తండా సమీపంలో బుధవారం అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని సెబ్ సీఐ సైదులు ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మనోజ్‌కుమార్, ఆదినారాయణ అనే వ్యక్తులు కర్ణాటక నుంచి కారులో అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న సెబ్ పోలీసులు మరాళ్లపల్లి క్రాస్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. అయితే పోలీసులను చూడగానే వారు కారును ఆపకుండా వేగంగా కొక్కంటి క్రాస్ వైపునకు బయలుదేరారు. తండా వద్ద రోడ్డు పక్కన కారు బోల్తా పడింది. దీంతో కారులోని ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. కారులో ఉంచిన 672 టెట్రా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సెబ్ సీఐ తెలిపారు.

ఆటో బోల్తా: ఆరుగురికి గాయాలు

కదిరి అర్బన్: మండల పరిధిలోని నడింపల్లి వద్ద కదిరి–అనంతపురం జాతీయ రహదారిపై బుధవారం ఆటో బోల్తా పడటంతో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు కదిరి నుంచి పట్నంకు ప్రయాణికులతో ఆటో బయలుదేరింది. నడింపల్లి వద్దకు రాగానే కుక్క అడ్డంగా రావడంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న నారాయణస్వామి కాలు విరిగింది. కదిరెమ్మ, లక్ష్మీదేవి, మాబ్బాషా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం 108లో కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు రూరల్ మండల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.